**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 09.08.2024** **సమయం 07.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. పార్లమెంటు 2024 ఆర్థిక బిల్లు, విభజన బిల్లు, జమ్మూ కాశ్మీర్ కేటాయింపుల బిల్లులను ఆమోదించింది.
2. హర్ ఘర్ తిరంగా ప్రచారం ఈరోజు నుంచి ఈ నెల 15 వరకు దేశవ్యాప్తంగా జరుగుతుంది.
3. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా నోబెల్ గ్రహీత ముహమ్మద్ యూనస్ ప్రమాణ స్వీకారం చేశారు.
4. 2024 పారిస్ ఒలింపిక్స్ లో, భారత అథ్లెట్ నీరజ్ చోప్రా - జావెలిన్ త్రో లో - రజత పతకాన్ని గెలుచుకున్నాడు.

------------

**RS - FINANCE BILL**

ఆర్థిక బిల్లు, 2024, విభజన బిల్లు, 2024 జమ్మూ కాశ్మీర్ కేటాయింపుల బిల్లు 2024ను పార్లమెంటు ఆమోదించింది. రాజ్యసభ – చర్చల అనంతరం ఈ బిల్లులను లోక్‌సభకు తిరిగి పంపింది. లోక్‌సభ ఈ బిల్లులను ఇదివరకే ఆమోదించింది. దీంతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ వ్యవహారాల ప్రక్రియను పార్లమెంట్ పూర్తి చేసింది. 2024- 2025 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్రతిపాదనలను అమలు చేస్తుంది. కేటాయింపు బిల్లుకు సంబంధించి భారత ఏకీకృత నిధి నుండి కొంత మొత్తం కేటాయించడానికి అధికారం ఇస్తుంది. రాజ్యసభలో ఈ బిల్లులపై చర్చకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమాధానమిస్తూ, కోవిడ్ తర్వాత ప్రభుత్వం మూలధన వ్యయంలో ఎక్కువ మొత్తాన్ని నిరంతరం ఖర్చు చేస్తోందన్నారు. ప్రభావవంతమైన మూలధన వ్యయం 2023-24 కంటే 15.02 లక్షల కోట్లు లేదా 18 శాతంగా ఉంటుందని మంత్రి చెప్పారు. ప్రపంచ సవాళ్లను ఎదుర్కొవలసిన అవసరం ఉందని గుర్తించి - మూలధన వ్యయంపై ప్రభుత్వం దృష్టి సారించిందని అన్నారు. మూలధన వృద్ధి గణనీయ పెరుగుదల ప్రభావం - భారత్ ను ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టిందని అలాగే ఈ సంవత్సరం కూడా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని సీతారామన్ తెలిపారు. (NSD)

---------------

**HAR GHAR TIRANGA**

దేశభక్తిని పెంపొందించడానికి హర్ ఘర్ తిరంగా ప్రచారాన్ని ఈరోజు నుంచి ఈ నెల 15 వరకు దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నిన్న న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ... ప్రజలు తమ ఇళ్ల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి, జెండాతో సెల్ఫీ తీసుకుని హర్ ఘర్ తిరంగా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని కోరారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఆధ్వర్యంలో 2022లో హర్ ఘర్ తిరంగా ప్రచారాన్ని ప్రారంభించినట్లు మంత్రి గుర్తుచేశారు. గత ఏడాది పది కోట్ల మందికి పైగా ప్రజలు జాతీయ జెండాతో తమ సెల్ఫీని అప్‌లోడ్ చేశారని షెకావత్ చెప్పారు. దేశవ్యాప్తంగా రెండు వందలకు

పైగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 13న పార్లమెంట్ సభ్యులు, మంత్రులతో తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు కూడా మంత్రి తెలిపారు. (NSD)

---------------

**BANGLADESH-OATH**

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా నోబెల్ గ్రహీత ముహమ్మద్ యూనస్ ప్రమాణ స్వీకారం చేశారు. బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ నిన్న ఢాకాలోని బంగాభవన్‌లో ఆయనతో ప్రమాణం చేయించారు. వివిధ దేశాలకు చెందిన దౌత్యవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముహమ్మద్ యూనస్ - బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు, బ్యాంకర్, ఆర్థికవేత్త. గ్రామీణ బ్యాంకును స్థాపించి, మైక్రోక్రెడిట్, మైక్రోఫైనాన్స్ కు మార్గదర్శకత్వం వహించినందుకు 2006లో ఆయనకు నోబెల్ శాంతి బహుమతి లభించింది. (NSD)

---------------

**PM MODI-BANGLADESH**

కాగా, బంగ్లాదేశ్‌లో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ముహమ్మద్ యూనస్‌కు - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో, బంగ్లాదేశ్‌లోని హిందువులు, ఇతర మైనారిటీ వర్గాలకు భద్రత కలిగి ఆ దేశంలో త్వరగా సాధారణ స్థితి నెలకొనాలని ప్రధాన మంత్రి ఆకాంక్షించారు. శాంతి, భద్రత అభివృద్ధి కోసం ఇరు దేశాల ప్రజల భాగస్వామ్య ఆకాంక్షలను నెరవేర్చడానికి బంగ్లాదేశ్‌తో కలిసి పనిచేయడానికి భారత్ కట్టుబడి ఉందని మోదీ అన్నారు. (NSD)

---------------

**MEA-BANGLADESH BRIEFING**

బంగ్లాదేశ్ నుంచి స్వదేశానికి తిరిగి రావాలనుకునే ఆ దేశంలోని భారతీయ పౌరులతో ఢాకాలోని భారత హైకమిషన్, ఉన్నతాధికారులు వారిని సంప్రదిస్తున్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ నిన్న న్యూఢిల్లీలో మాట్లాడుతూ... బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం 9 వేల మంది విద్యార్థులతో సహా మొత్తం 19 వేల మంది భారతీయులు ఉన్నారని తెలిపారు. వీరి భద్రత కోసం ప్రభుత్వం హైకమిషన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా ఆ దేశంలో సాధారణ పరిస్థితులు

నెలకొంటాయని, తద్వారా హైకమిషన్ తన పూర్తి విధులను తిరిగి ప్రారంభిస్తుందని జైస్వాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లోని మైనారిటీల స్థితిగతులతో పాటు పరిస్థితిని ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని జైస్వాల్ ఉద్ఘాటించారు. (NSD)

--------------

**PREZ-NEW ZEALAND**

న్యూజిలాండ్‌లో రెండు రోజుల పర్యటనలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ఆక్లాండ్‌లో జరిగే కమ్యూనిటీ రిసెప్షన్‌లో ప్రవాస భారతీయ, స్నేహితులతో సంభాషిస్తారు. న్యూజిలాండ్‌లో ప్రవాస భారతీయులు 3 లక్షల మంది వరకు ఉన్నారు. రెండు దేశాల మధ్య సజీవ వారధిగా పనిచేస్తున్న న్యూజిలాండ్ సమాజంలో భారత ప్రజలు బాగా కలిసిపోయారు. నిన్న జరిగిన స్వాగత సత్కారంలో రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ... దౌత్యపరమైన సంబంధాలను మరింత మెరుగుపరచడానికి ఆక్లాండ్‌లో భారతీయ కాన్సులేట్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. (NSD)

--------------

**PM-PREZ-NEERAJ CHOPRA**

పారిస్ ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన నీరజ్ చోప్రాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. భారతదేశం అతనిని చూసి గర్వపడుతుందని, నీరజ్ చోప్రా క్రీడా పటిమ రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒక సందేశంలో పేర్కొన్నారు. నీరజ్ మెరుగైన క్రీడా ప్రతిభ కనబరిచారని ప్రధానమంత్రి మోదీ తన సందేశంలో పేర్కొన్నారు. ఆయన మరో ఒలింపిక్ విజయంతో తిరిగి వచ్చినందుకు భారతదేశం గర్విస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. (NSD)

---------------

**PARIS OLYMPICS (WITH V/C)**

2024 పారిస్ ఒలింపిక్స్ లో, భారత అథ్లెట్ నీరజ్ చోప్రా - గత రాత్రి పురుషుల జావెలిన్ త్రో ఈవెంట్‌లో - 89.45 మీటర్లు విసిరి, రజత పతకాన్ని గెలుచుకున్నాడు. పాకిస్థాన్‌కు చెందిన అర్షద్ నదీమ్ 92.97 మీటర్లు విసిరి 90.57 మీటర్ల ఆల్ టైమ్ ఒలింపిక్ రికార్డును అధిగమించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. గ్రెనడా ఆటగాడు అండర్సన్ పీటర్స్

88.54 మీటర్ల త్రో తో కాంస్య పతకం గెలుపొందాడు. నీరజ్ సాధించిన రజత పతకంతో పారిస్ ఒలింపిక్స్ లో భారత్‌కు ఇది ఐదవ పతకం అయింది. కాగా, ఈరోజు రెజ్లింగ్, అథ్లెటిక్స్, గోల్ఫ్ విభాగాల్లో భారత అథ్లెట్లు బరిలోకి దిగనున్నారు. (NSD)

--------------

**PM-PREZ-NEERAJ CHOPRA**

పారిస్ ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన నీరజ్ చోప్రాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. భారతదేశం అతనిని చూసి గర్వపడుతుందని, నీరజ్ చోప్రా క్రీడా పటిమ రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒక సందేశంలో పేర్కొన్నారు. నీరజ్ చోప్రా మెరుగైన క్రీడా ప్రతిభ కనబరిచారని ప్రధానమంత్రి మోదీ తన సందేశంలో పేర్కొన్నారు. ఆయన మరో ఒలింపిక్ విజయంతో తిరిగి వచ్చినందుకు భారతదేశం గర్విస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. (NSD)

---------------

**SHUKLA::HK MP-II 09.08.2024**

**PREZ-NEW ZEALAND**

President Droupadi Murmu who is on a two day state visit to New Zealand will interact with the Indian diaspora and Friends of India at a community reception in Auckland, today. Indian diaspora in New Zealand is 3 lakh strong and is well integrated into New Zealand society functioning as a living bridge between the two countries. Speaking at the State Banquet yesterday, President Murmu announced that Indian will be opening a consulate in Auckland to further enhance the diplomatic outreach.

**SRI SAI VEMPATI/NEW ZEALAND/MAIL/0545**

**SHUKLA MP-II 09.08.2024**

**PARIS OLYMPICS (WITH V/C)**

At the 2024 Paris Olympics, India's star track and field athlete Neeraj Chopra recorded his season-best throw of 89.45 meters to win a silver medal in the men's javelin event last night. Pakistan's Arshad Nadeem shattered the all-time Olympic record of 90.57 meters with a throw of 92.97 meters to clinch the gold medal. Grenada's Anderson Peters took the bronze medal with a best throw of 88.54 meters. Neeraj's silver medal was India's fifth medal in Paris. We have more from our correspondent:

***"Neeraj Chopra made history last night by bagging India's first silver medal of the Paris Olympics 2024 and becoming the first Indian track and field athlete to claim two medals in athletics after independence. He also became the second male Indian and third overall to win a medal in back-to-back Olympics after wrestler Sushil Kumar and shuttler PV Sindhu.***

***In the thrilling contest, Neeraj managed just one legal attempt in the finals, proving enough for a podium finish.***

***Today, Indian athletes will be in action in Wrestling, Athletics and Golf.***

***Wrestler Aman Sehrawat will be looking for India's first Paris Olympics medal in wrestling when he takes on Darian Cruz of Puerto Rico in men's 57kg freestyle event at the Champ-de-Mars Arena today in the bronze medal bout.***

***In Athletics, India's men's and women's 4x400m relay teams will also be in action at the Stade de France later in the afternoon.***

***In Women's Golf, India's Aditi Ashok and Diksha Dagar will be in action in the round 3 at the Albatros course."***

**MANIK/VARIOUS SOURCES/0531**

**SHUKLA MP-I 09.08.2024**

**HAR GHAR TIRANGA**

The Har Ghar Tiranga campaign will be celebrated across the country from 9th to 15th August to bolster a sense of patriotism within citizens. Addressing a press conference in New Delhi, Culture and Tourism Minister Gajendra Singh Shekhawat urged people to hoist Tiranga at their homes and take a selfie with the Tiranga and upload it on the Har Ghar Tiranga website. He said, the Har Ghar Tiranga campaign was started in 2022 under the aegis of Azadi Ka Amrit Mahotsav. Mr Shekhawat said, last year more than ten crore people uploaded their selfie with Tiranga. He added that more than two hundred cultural programme will be organised across the country. The Minister said, Tiranga Bike Rally with Members of Parliament and Minister will be organised on 13th August.

**(Byte - Gajendra Singh Shekhawat)**

**CB/DIPENDRA/0505**

**SHUKLA MP-I 09.08.2024**

**PM MODI-BANGLADESH**

Prime Minister Narendra Modi has extended his best wishes to Professor Muhammad Yunus for assumption of his new responsibilities in Bangladesh. In a social media post, the Prime Minister hoped for an early return to normalcy, ensuring the safety and protection of Hindus and all other minority communities in Bangladesh. Mr Modi said, India remains committed to working with Bangladesh to fulfill the shared aspirations of the people of both the countries for peace, security and development.

**CB/SAKLEN/0442**

**SHUKLA MP-II 09.08.2024**

**BANGLADESH-OATH**

Nobel laureate Muhammad Yunus was sworn-in as the head of Bangladesh's interim government. Bangladesh President Mohammed Shahabuddin administered the oath to him at Bangabhaban in Dhaka yesterday evening. Diplomats from various countries were present on the occasion. Born on 28 June 1940, Mr Muhammad Yunus is a Bangladeshi entrepreneur, banker, and economist. He was awarded the Nobel Peace Prize in 2006 for founding the Grameen Bank and pioneering the concepts of microcredit and microfinance.

**CB/NET/0440**

**SHUKLA MP-II 09.08.2024**

**PM-PREZ-NEERAJ CHOPRA**

President Droupadi Murmu and Prime Minister Narendra Modi have congratulated Neeraj Chopra for winning the silver medal at the Paris Olympics. In a message, President Murmu said that India is proud of him and that his feat will inspire generations to come.

In his message, PM Modi said that Neeraj has shown his brilliance time and again. Prime Minister also said that India is elated as he comes back with yet another Olympic success.

Home Minister Amit Shah also praised Neeraj Chopra and said that he has enhanced the honour of the Tiranga.

**CB/VARIOUS SOURCES/0422**

**SINGHAL EP-I 8/8/24**

**MEA-BANGLADESH BRIEFING**

Indian High Commission in Dhaka, including 4 more assistant High Commissions, are in touch with Indians nationals in Bangladesh who want to come back. Addressing media in New Delhi today, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said that around 19,000 Indian nationals including 9,000 students are in Bangladesh at present. He added that the government is in constant touch with High Commission to ensure the safety of nationals. Mr. Jaiswal also expressed hope for the restoration of normalcy in the region as soon as possible so that the High Commission can resume its full functions. He reiterated that the approval for former Bangladesh Prime Minister Sheikh Haseena to visit India was given at short notice. Mr. Jaiswal emphasised that the government is closely monitoring the situation, including the status of the minorities in Bangladesh. He noted that there are reports of various initiatives taken by groups and organizations to ensure the protection and well-being of minorities.

**<><>PALLAVI/1715 HRS**

------------